## దేశంలో తొలి ఎంపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్ తయారీ..




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 239 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 25 ఆగస్టు 2024

# తెలంగాణ పోరాట యోధుడు స్వర్గీయ దాశరథి రంగాచార్యకు రేవంత్ రెడ్డి నివాళులు...



**న్యూఢిల్లీ, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సాహితీవేత్త, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు స్వర్గీయ దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా ఆ బహుభాషా కోవిదుడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఢిల్లీలోని అధికారిక నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దాశరథి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొనడమే కాకుండా నాటి పరిస్థితులపై అనేక రచనలతో దాశరథి రంగాచార్య తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. వేదాలను తెలుగులోకి అనువదించడం వంటి విప్లవాత్మక చర్యలతో దాశరథి రంగాచార్య చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి వివరాలు 2లో

# ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

- త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు
- ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం

2లో




# ఇప్పటికే మహిళలకు క్షమాపణలు చెప్పాను: మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందిగా తెలంగాణ మహిళా కమిషన్ నోటీసు లు జారీ చేసిన విషయం తెలిసిందే. నేడు మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేటీఆర్ కమిషన్ ఎదుట జరిగిన పరిణామా లను మీడియాకు వివరించారు. తాను వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరైనని తెలిపారు. నేను యధాలాపంగా చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే అందుకు తాను విచారం వ్యక్తం చేస్తున్నానని నేను చేసిన వాక్యాలను అంగీకరించినట్టు తెలిపారు. ఇప్పటికే ఆ విషయంపై మహిళలకు క్షమాపణ చెప్పినట్లు గుర్తుచేశారు. అయితే నేను చట్టాన్ని గౌరవించి మహిళా కమిషన్ ఎదుట హాజరవడానికి తాను వస్తే కాంగ్రెస్ మహిళా నేతలు జనాన్ని వెంటవేసుకొని వచ్చి తన వెంట వచ్చి న మహిళా ప్రజాప్రతినిధుల పై దాడి చేయడం బాధాక రం అన్నారు. తాను మహిళా కమిషన్ ఎదుట విచారణలో ఉండగా భవనం బయట ఉన్న బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ మహిళా నేతలు దాడి చేశారని ఆరోపించారు. నెయిల్ కట్టర్స్‌తో దాడికి పాల్పడినట్లుగా బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు తన వద్ద వాపోయారని అన్నారు. పోలీసుల అండ దండలు చూసుకుని కాంగ్రెస్ నేతలు ఈ దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.




# ఎస్సీ, ఎస్టీ చట్టం వాటికి వర్తించదు: సుప్రీంకోర్టు

**హైదరాబాద్,ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల ప్రజల్ని కులం పేరు ఎత్తకుండా బెదిరించిన, అవమానించిన నేరానికి ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం-1989 కింద కేసు పెట్టలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.కులంపేరుతో అవమానించినప్పుడు, వేధించినప్పుడు మాత్రమే చట్టంలోని సెక్షన్ 3(1) R వర్తిస్తుందని తేల్చింది.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు ఆపండి

## - హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు






# మా నిధులు ఏపీ ఖాతాల్లో వేశారు..

## కేంద్ర ఆర్థిక మంత్రికి భట్టి విజ్ఞప్తి

**హైదరాబాద్,ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా AP నుంచిTGకి రావాల్సిన నిధులు విడుదల చేసేలా చూడాలని కోరారు.మొత్తం 8 అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని భట్టి వివరించారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపిస్తామని నిర్మల చెప్పినట్లు పేర్కొన్నారు.**తెక్కలు తీస్తున్నాం.. తాట తీస్తాం:** హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చెరువులు ఆక్రమణలకు గురికాకూడదనే హైడ్రా ఏర్పాటు చేశామని హైడ్రా ఏర్పాటును ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చాకే చర్యలు తీసుకుంటున్నామని, 2014 నుంచి 2023 మధ్య చెరువులు భారీగా ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఈ ఆక్రమణల వెనుక పెద్ద పెద్ద వ్యక్తులు, వ్యవస్థలు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆక్రమించిన వారితో పాటు వారికి సహకరించిన వారిని వదిలేది లేదన్నారు. ఇప్పటికే శాటిలైట్ ఫోటోలు ఇవ్వాలని అధికారులను ఆదేశించామని సంవత్సరాల వారీగా డేటా మొత్తాన్ని ప్రజల ముందు ఉంచుతామన్నారు. 2014కు ముందు నగరంలో చెరువులు ఎలా ఉన్నాయి? ఆ తర్వాత ఎంత ఆక్రమణకు గురయ్యాయో వివరిస్తామన్నారు. ఇందులో అధికార పార్టీనా, ప్రతిపక్ష పార్టీనా అనే అంశం కాకుండా ప్రజలకు చెందిన నగరాన్ని, చెరువులను కాపాడటం ప్రభుత్వం బాధ్యత అన్నారు.

# ఎన్-కన్వెన్షన్ నేలమట్టం..

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మాదాపూర్లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. ఈమేరకు శనివారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. "తుమ్మడికుంట ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలోని ఆక్రమణలు హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. తుమ్మిడికుంటలోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి. చెరువులోని ఎఫ్టీఎల్లో ఎకరా 12 గుంటలు, బఫర్ జోన్ పరిధిలోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ నిర్మించారు. ఈ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు లేవు. బీఆర్ఎస్ కింద అనుమతుల కోసం ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించింది. సంబంధిత అధికారులు బీఆర్ఎస్కు అనుమతించలేదు" అని రంగనాథ్ వివరించారు.



# మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..!




**హైదరాబాద్,ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్రోస్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ అమలు చేయడంపై మెట్రో అధికారులు మరోసారి వెనక్కి తగ్గారు. ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు పెయిడ్ పార్కింగ్ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద ఫ్రీ పార్కింగ్ సదుపాయం పునరుద్ధరించాలని రేపు నాగోల్లో ప్రయాణికులు మహాధర్నా చేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్:ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కేంద్రంలోని బీజేపీ వక్ఫ్ బోర్డుచట్టాన్ని సవరించి మార్పులు చేయాలను కుంటోంది. ముఖ్యమంత్రితో మజ్లిస్ అధినేత సమావేశమ య్యారు. వక్ఫ్ బోర్డు అంశంపై చర్చించారు. సీఎంను కలిసిన వారిలో అసదుద్దీన్‌తోపాటు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖలీద్ సైఫుల్లా రెహ్మానీ ఉన్నారు.

# రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడు తున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమ ణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాం డ్ చేశారు.ఎందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చి వేయాలంటూ ఆయన కాంగ్రెస్‌కి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

# తప్పంతా కేటీఆర్‌దే..: బీజేపీ ఎంపీ



**హైదరాబాద్:ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ మంత్రిగా పదేళ్లు పాటు పరిపాలన చేసిన పాపాల ప్రతిఫలమే ఈరోజు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెలుగు చూస్తన్న అక్రమ కట్టడాలని బీజేపీ ఎంపీ రఘునందన రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్ కూలగొట్టాలని హైకోర్టు 2014లో ఉత్తర్వుల ఇచ్చునా మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ పట్టించుకోలేదన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. నగరంలో ఎన్నిచెరువులు దురాక్రమణకు గురయ్యాయో కేటీఆర్‌కు తెలుసునన్నారు. అయినా పట్టించుకోకుండా అక్రమార్కుల కొమ్ముకాశారన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు

**హైదరాబాద్:ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి వడివడిగా అడుగులు పడుతున్నా యి. ప్రస్తుత కార్డుదారుల్లో అనర్హులను మరణించినవారి వివరాలను తొలగించి కొత్త పేర్ల నమోదుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కొత్త రేషన్‌కార్డుల జారీకి పూర్తి విధివిధానాలు ఖరారు కానున్నాయి. ఒక్కో సర్కిల్‌లో సుమారు 20వేల వరకు కొత్త పేర్ల నమోదుకు సంబంధించి అభ్యర్థనలు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త రేషన్ కార్డుల కోసం హైదరాబాద్‌లో 2.8 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరిలో 34వేలు, రంగారెడ్డి జిల్లా లో 87వేల మంది దరఖాస్తు చేశారు.వీరిలో అర్హులను గుర్తించి కార్డులు అందజేయడం లేదా కొత్తగా దరఖాస్తులను ఆహ్వానించి క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను గుర్తించాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే కొత్త కార్డులు జారీ అయ్యే అవకా శం ఉంది. మరణించిన వారికి సంబంధించి తొలగింపులు జరిగినా కొత్త పేర్ల నమోదుకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపో వడంతో వారి దరఖాస్తులు కొన్నేళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. తాజాగా రేషన్‌కార్డుదారుల కేవైసీ ప్రక్రియ చేపట్టగా కార్డుదారు ల్లో మరణించిన వారి వివరాలు వెల్లడయ్యాయి. కొంతమంది పదేళ్లుగా చెప్పకుండా రేషన్ తీసుకున్నట్టు తెలిసింది.




# వయనాడ్ బాధితులకు సీతక్క పరామర్శ


- 20లక్షల చెక్కు స్థానిక ఎమ్మెల్యేకు అందచేత



**హైదరాబాద్,ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆపదలో ఉన్నామంటే నేనున్నాంటూ ఆదుకునే మంత్రి సీతక్క మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలా కుతలమైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్‌తో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు. కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సాముహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు.కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా.. కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా.. వెయి మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు ఆపండి

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



**హైదరాబాద్,ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):**ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వెంటనే కూల్చివేతలు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మాదాపూర్ లోని తుమ్మిడి చెరువును కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించారనే ఫిర్యాదులతో శనివారం ఉదయం హైడ్రా కూల్చి వేతలు ప్రారంభించింది. హైడ్రా చర్యపై ఎన్ కన్వెన్షన్ యజమాని ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ పై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పి.శ్రీరఘురామ్ వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా అంశాలు కోర్టు దృష్టికి తీసుకువచ్చా రు. ఎన్ కన్వెన్షన్ ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేద ని పూర్తిగా పట్టాభూమి లోనే నిర్మాణాలు చేపట్టిందని కోర్టుకు వివరించారు. గతంలోనే ఎన్ కన్వెన్షన్ ఆక్రమణలకు పాల్పడిందని నోటీసులు ఇస్తే దానిపై హైకోర్టును ఆశ్రయించా మని ఆ సమయంలో స్టే కూడా ఉందని ఆ స్టే నోటీ సులను లెక్క చేయకుండా తాజా కూల్చివేతలపై ఎలాం టి నోటీసులు ఇవ్వకుండా కన్వెన్షన్ హాల్ ను కూల్చివే శారని వాదించారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిం చారని కోర్టుకు తెలుపగా వాదనలు విన్న న్యాయ స్థానం కూల్చివేతలను ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇవాళ ఉదయం ఎన్ కన్వెన్షన్ హాల్ ను కూల్చి వేసిన హైడ్రా అధికారులు ఆ పరిసర ప్రాంతాల్లో తుమ్మిడి చెరువును ఆక్రమించుకుని చేపట్టిన మరికొన్ని నిర్మాణా లను సైతం కూల్చివేస్తు న్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఈరోజు మధ్యాహ్నం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు..

**హైదరాబాద్,ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లాలోని వెంకటాపురంలో చెరువు బఫర్ జోన్లో అనురాగ్ యూనివర్సిటీ నిర్మించారని ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. నాదం చెరువు పూర్తిగా కబ్జాకు గురైందని ఆరోపించారు. దీంతో పోచారం ఐటీ కారిడార్ పీఎస్ లో కేసు నమోదైంది.

# సీఎం చంద్రబాబుతో మందకృష్ణ భేటీ..!



**హైదరాబాద్,ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):**సీఎం చంద్రబాబుతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. హైదరాబాద్లోని నివాసంలో ఆయనను కలిసి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్గీకరణ కోసం దశాబ్దాలుగా పోరాటం చేసినందుకు మందకృష్ణను చంద్రబాబు సత్కరించారు. కాగా ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్‌తోనూ ఆయన సమావేశమైన విషయం తెలిసిందే.

# దేశంలో తొలి ఎంపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్ తయారీ..

**అమరావతి:ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** విశాఖ మెడ్టెక్ జోన్ మరో ఘనతను సొంతం చేసుకుంది. కరోనా సమయంలో ఆరోగ్య రంగానికి కావాల్సిన పలు దేశీయ ఉత్పత్తులు అందించిన ఈ సంస్థ తాజాగా..మంకీపాక్స్ నిర్ధారణ కోసం దేశీయంగా తయారైన తొలి మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్ను ఉత్పత్తి చేసింది. మెడ్టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్ డీఎక్స్ మంకీ పాక్స్ కెకె ఆర్టీ-పాక్స్ పేరిట కిట్ రూపకల్పన చేసింది. ఈ కిట్కి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి అత్యవసర అనుమతి లభించింది. ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణలలో ముందంజలో ఉన్న భారతదేశ స్థానాన్ని ఈ ఆవిష్కరణ ప్రతిబింబిస్తుందని మెడ్టెక్ జోన్ సీఈవో డాక్టర్ జితేంద్రశర్మ అన్నారు.




# ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

- త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు
- ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం




**హైదరాబాద్,ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా, ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్టలక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచె÷-లలెల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్స్పరెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుఫున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగా యన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ. ఉద్యోగులు బాధ్యత పనిచేసి, ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంత రం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.

# ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

- ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి




**రాయ్‌పుర్,ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శు క్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

# రేవంత్‌రెడ్డి పేరిట ప్రభుత్వ భూమి!

- 2009 ఎలక్షన్ అఫిడవిట్‌లో వెల్లడి
- 2023 అఫిడవిట్‌లో ఎందుకు పెట్టలె
- సోషల్‌మీడియాలో నెటిజన్ ప్రశ్న



**హైదరాబాద్,ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ పేరిట ప్రభుత్వ భూమి ఉన్నట్టు 2009 ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారని, 2023 అఫిడవిట్‌లో ఎందుకు పెట్టలేదని ఎక్స్ వేదికగా భరత్ అనే నెటిజన్ పోస్టు చేశారు. ఈ విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గోపన్‌పల్లి సర్వే నంబర్ 372, 306, 3, 292లో భాగం ఉన్నట్టుగా, 127 తన పేరు మీద ఉన్నట్టు 2009 ఎన్నికల అఫిడవిట్‌లో రేవంత్‌పేర్కొన్నారని నెటిజన్ వివరించారు.2023 అఫిడవిట్‌లో 128/ఏఏ మాత్రమే ఉన్నట్టు తెలిపారని వెల్లడించారు. సర్వే నంబర్ 3, 292 అనేవి ప్రభుత్వ భూములని, ఆ ఊర్లో సర్వే నంబర్ 372 లేనేలేదని పేర్కొన్నారు. సర్వే నంబర్ 3, 292 రేవంత్‌వి అయితే 2023లో ఎందుకు అఫిడవిట్‌లో పెట్టలేదని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్లతోపాటు, రెవెన్యూ రికార్డుల పత్రాలను కూడా అందులో పోస్ట్ చేశారు.

### సీఎం రేవంత్‌కు వివేకం రావాలి: బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

ఆకతాయితనంతో వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిలో వివేకం నెలకొనాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆశించారు. సీఎం రేవంత్ ముఖ్యమంత్రిగా ఉన్నతిని ప్రదర్శించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సీఎం దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులను తన అనుచరులతో వీరంగం సృష్టించినట్టే.. శనివారం కేటీఆర్ మహిళా కమిషన్ కార్యాలయానికి హాజరైతే అవే చర్యలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి తన ఆకతాయితనాన్ని వీడి వివేకంతో వ్యవహరించాలని సూచించారు.

## 9వ వార్డులో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి

**● సమీక్ష సమావేశంలో వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి**



**పరకాల, ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి 9వ వార్డులో పేరుకుపోయిన పెండింగ్ లో ఉన్న పలు పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. 9వ వార్డులో దామెర చెరువు మత్తడి కాలువ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని, శ్రీనివాస్ కాలనీ వెళ్లే దారిలో ఎత్తుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణము తగ్గించాలని, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలని, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని, బస్టాండ్ నుండి డిపో వరకు హుజురాబాద్ మెయిన్ రోడ్ లో డ్రైనేజీ సరిగా లేనందున, తక్షణమే డ్రైనేజీ నిర్మించాలని, పరకాల పట్టణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని, సెంట్రల్ లైటింగ్ సరిగ్గా లేనందున దానిని కూడా పునరుద్ధరించాలని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మెమోరాండం ఇచ్చి తెలియజేసినట్లు వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి పేర్కొన్నారు.

## రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు వెంటనే ఇండ్ల కేటాయింపు చర్యలు చేపట్టాలి

**● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ రమ్యకృష్ణ-మేఘనాథ్**



**పరకాల, ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** 2021 సంవత్సరంలో పరకాల నాలుగో వార్డ్ పరిధిలోని సగర వీధి ప్రధాన రోడ్డు కేవలం 15 ఫీట్ల వెడల్పుతో మాత్రమే ఉండేదని, అట్టి రోడ్డు భూపాలపల్లి రోడ్డు నుండి పరకాల కూరగాయల మార్కెట్ కు కనెక్టింగ్ రోడ్డుగా రద్దీగా ఉండేది. అట్టి రోడ్డును వెడల్పు చేయడం కోసం గృహ యజమానులతో మాట్లాడి ఒప్పించి 30 ఫీట్ల వెడల్పు చేయడం జరిగినది. అయితే ఆ క్రమంలో ఒక ఐదుగురు 1)గుంటి మధు,2) దేవనూరి శ్యామ్, 3) సింగరి సుమలత,4) దేవునూరి విజయ్ కుమార్, 5) కీర్తిశేషులు వీరగంటి స్వామి నిరుపేదలకు తొలగించాల్సి వచ్చినప్పుడు అప్పటి ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డితో మాట్లాడించి వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే అట్టివారికి ఎన్నికల వరకు తాత్సారం చేసి ఎన్నికల ముందు ప్రొసిడింగ్ కాపీలు అందించడం జరిగింది. కానీ ఎటువంటి టెండర్ ప్రక్రియ ప్రక్రియలు ముందుకు పోలేదని, దానివల్ల ఇప్పటివరకు కూడా అట్టి కూలిన ఇండ్లకే కవర్లు కట్టుకొని ఉంటున్నారు. కావున దయామయులైన మీరు అట్టి రోడ్డు వెడల్పు కార్యక్రమంలో స్వచ్ఛందంగా పురపాలక సంఘం వారికి సహకరించి ఇండ్లు కూల్చుకొని, మరి రోడ్డు వెడల్పు చేసుకుని పట్టణంలో ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచిన అట్టి నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా అందించే ఇండ్ల పథకంలో వారికి ఇండ్లు తప్పక కేటాయించాల్సిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నామని కౌన్సిలర్ రమ్యకృష్ణ-మేఘనాథ్ పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 91మంది లబ్ధిదారులకు రూ. 91లక్షల 10వేల 556 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 36 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.7 లక్షల 43 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దాదాపు 800 మందికి 8 కోట్ల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి, మరియు 500 కోట్ల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగాసీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రం పైన ఏడు లక్షల కోట్ల అప్పు ఉండి, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేద ప్రజలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తామని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు చేసుకున్న నెల వ్యవధిలోనే లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తామని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వయంగా అందించినట్లు తెలియజేశారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి తో పాటు తగిన సిబ్బంది మరియు నిధులు మంజూరు కాబోతోందని తెలియజేసారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రి కి నిర్మాణానికి బదిలీ చేయాలని కోరమని అందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి ప్రతిపాదన ఇవ్వడం జరిగిందన్నారు త్వరలోనే మంజూరు కాబోతుందని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ మంజూరుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం వీడి పనులను వేగవంతం చేయాలి

**● అసహనం వ్యక్తం చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**




**పరకాల, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీని సుందరీకరణ చేసి అభివృద్ధిలో ముందు ఉంచాలని,తన ఆలోచనకు తగ్గట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారుశనివారం పరకాల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులు,కౌన్సిలర్లు తో కలిసి పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల మున్సిపల్ పరిధిలో అభివృద్ది పనులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాల్సిన మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం విడాలని, పనులను స్పీడప్ చేస్తూ పనులు చేయించాల్సిన అధికారులు అనుకున్న స్థాయిలో పని చేయడం లేదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన నిధులు ప్రణాళిక బద్ధంగా అత్యవసర పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి కోరడం జరిగిందని ఇటీవల 18వ తేదీన ఇన్చార్జ్ మంత్రి పరకాల కి వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.మున్సిపాలిటీలో పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు.అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించరాదాని హెచ్చరించారు.

## రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీ రుణ మాఫీ వేషాలు!

**● ఇచ్చిన మాట ప్రకారంగా ఏకకాలంలో రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ● అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ చేసి తీరుతాం ● తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు**



**హనుమకొండ ప్రతినిధి: ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజకీయ లబ్దికోసం BRS పార్టీ రుణమాఫి మీద లేని పోనీ అపోహలు సృష్టించి రైతులను ఆందోళనకు గురి గురిచేస్తుందనీతెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మొన్నటి వరకు అధికారంలో ఉండి రైతు సమస్యల పైన ఏమాత్రం పట్టింపు లేని టిఆర్ఎస్ నాయకులు ఈరోజు రోడ్లమీదకు వచ్చి ధర్నా చేయడం సిగ్గుచేటని, దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సహోసోపేతమైన నిర్ణయం తీసుకునీ రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలో వచ్చాక 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రుణమాఫీ కోసం 31 వేల కోట్లు ఆమోదింపజేసి రుణమాఫీ జీవో తీసుకురావడం జరిగింది. జూలై 18 న ఒక లక్ష వరకు జూలై 30న లక్షన్నర వరకు ఆగస్టు 15న 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, కేవలం 27 రోజులలోనే దాదాపు 22 లక్షల మంది రైతులకు దాదాపు 18 వేల కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. తెలంగాణ చరిత్రలోనే ఇది మొదటిసారి ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ మీద అనవసరమైన నిందలు వేస్తుంది మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలు తెలిసి కూడా ఏమీ పట్టనట్టుగా ఉండి ఈరోజు మీరు రోడ్లమీదకి వచ్చి ధర్నాలు చేయడం ఆస్యస్పదంగా ఉంది బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ధనిక రాష్ట్రమని, చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏకకాలంలో రుణమాఫీ చేసిన దాఖలాలు లేవు.. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కొంతమేరకు ఆగడం జరిగింది ఆధార్ కార్డు తప్పులు బ్యాంకు వివరాలు సరిగా వంటి కారణాలతో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. రుణ మాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న పరిగణలకు తీసుకొని రైతుల కోసం ప్రతి మండలంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. రుణమాఫి కానీ రైతులు మండల అగ్రికల్చర్ ఆఫీసులలో దరఖాస్తు చేసుకుంటే ఖచ్చితంగా వారికి కూడా రుణమాఫీ అయ్యేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. సాంకేతిక కారణాలతో రుణమాఫీ ఆగిపోయిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దృష్ప్రచారాన్ని నమ్మి రైతులు ఎవరు ఆందోళనకు గురి కావద్దు.ఇది రైతు ప్రభుత్వం రైతుల క్షేమం కోరే ప్రభుత్వం.. అని చైర్మన్ స్పష్టం చేశారు.

## ఘనంగా రెండో రోజు ఇంజనీర్ కోల అన్నారెడ్డి జన్మదిన వేడుకలు...



**కరీంనగర్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డి జన్మదిన సందర్భంగా రెండో రోజు స్థానిక వాసుదేవ హాస్పిటల్ ప్రాంగణంల,మంచిర్యాల చౌరస్తానందు అన్నదానము అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 ఏ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంజనీర్ కోల అన్నారెడ్డి,జన్మదిన వేడుకలలో అన్ని దానాలలో కెల్ల అన్నదానం మిన్న అనే నానుడిని నిజం చేస్తూ ఆకలితో అలమటించే నిరుపేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా సుమారు వేయి మంది అన్నార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్,ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఈద కుమారస్వామి,గాలిపల్లి నాగేశ్వర్,చెరిమల వెంకటేశ్వర్లు,చీకోటి శ్రీనివాస్ గాంధీ,పులాల శ్యామ్,ఎస్ ఎల్ ఎస్.వి.యం ప్రసాద్,పండుగ నాగరాజు, బొడ్ల లక్ష్మీనారాయణ,సి.ఏ విజయ్, ఈద, రాజేశ్వరి,అనురాధ,వసంత,కట్కూరి సుధాకర్,వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది మరియు అన్నార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు కీడు చేసే ఆ చెట్లను త్వరగా తీసివేయండి



**పరకాల, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** పచ్చదనం పేరిట పరకాల పట్టణ నగరంలోని డివైడర్ మధ్యలో కోనో కార్పస్(ఏడాకుల చెట్లు) త్వరగా పెరుగుతాయని పెట్టినారు దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరుగుతుందని గ్రహించాలి. కొన్ని పట్టణాలలో ఇప్పటికే నగర పంచాయతీ మున్సిపాలిటీ కార్పొరేషన్ అధికారులు తొలగిస్తున్నారు. పరకాలలో కూడా ఈ చెట్లను త్వరగా తీసివేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నారు. ఈ చెట్ల వల్ల కార్బన్డ యాక్సైడ్ రిలీజ్ అయి ప్రజలకు హాని చేస్తుంది ఇవి కీడు చేసే చెట్లు అని పరిశోధన లలో కూడా తేలింది నగర పంచాయతీ అధికారులు త్వరగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. అలాగే పరకాల లో వీధిలైట్లు మరియు సెంట్రల్ లైటింగ్ చాలా చోట్ల పనిచేయడం లేదు. త్వరగా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రజలు జ్వరాలతో బాధపడు తున్నారు. ప్రతి వీధిలో రోజు ఫాగింగ్ తప్పకుండా జరగాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. లేనిచో ప్రజలతో మమేకమై నగర పంచాయతీ ముందు ఆందోళన చేస్తామని తెలిపారు.

## సీఐ పుల్యాల కిషన్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమ నేత రాజేందర్, నేతలు



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల మడికోండ పోలీసు స్టేషన్ లో సీఐ పుల్యాల కిషన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి శుభకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారులు భారత రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా సీనియర్ నాయకులు బస్కెరాజేందర్, ఐదులపురం సతీష్ చారి, కుమార్ రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరిక కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య దంపతులు



**హనుమకొండ ప్రతినిది,ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో వి6 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గుంటిపల్లి వెంకట్ తండ్రి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు



**గంగాధర, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా గంగాధర మండల కేంద్రం లోని వివేకానంద విద్యాలయంలో ముందస్తు కృష్ణాష్టమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , పాఠశాల సెక్రటరీ లక్ష్మారెడ్డి , డైరెక్టర్ అనంతరెడ్డి హెడమాస్టర్ నర్సింగరావు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# కూరగాయల సంత వేలంపాట




**మొగుళ్ళపల్లి, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోప్రతి శుక్రవారం నిర్వహించే కూరగాయల మార్కెట్ సంత ఈరోజు మండల స్పెషల్ ఆఫీసర్ సునీత నేతృత్వంలో గ్రామపంచాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో సుమారు 17 మంది వేలంపాటలో పాల్గొనగా 35,500 పాట ద్వారా నిమ్మల సారయ్య దక్కించుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా నిమ్మల సారయ్య మాట్లాడుతూ... మార్కెట్ సంతకు వచ్చే వ్యాపారవేత్తలు, స్థానిక వ్యాపారులు, ప్రజలు అందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. జిపి సెక్రెటరీ నరేష్ జిపి పాలక మండలి మాజీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం జిల్లా కలెక్టర్




**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు, జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.

# పలు శుభకార్యాలలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య దంపతులు





**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఉర్సు గుట్ట నాని గార్డెన్స్ లో జరిగిన ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ పుల్లయ్య కుమారుడి వివాహానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య-డాక్టర్ నజీర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రఘునాథ్ పల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన చింతల నరేష్ కుమార్తె హాఫ్ సారి ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఎవరు ఆపలేరు

**- యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్‌గా జక్కిడి శివ చరణ్ రెడ్డి గెలుపు**

**ఖాయం: కాంగ్రెస్ యూత్ నాయకుడు బోడేపూడి రాజా**

**ఖమ్మం ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో స్టేట్ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న జక్కిడి శివ చరణ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారు అనే విషయాన్ని గ్రహించి ప్రత్యర్థి అతను పై అక్రమ కేసులు బనాయించి బ్లాక్ లిస్టులో పెట్టించారని జరిగిన సమావేశంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు బోడేపూడి రాజా ఆరోపించారు . దీనిని తీవ్రంగా ఖండించారు . ఎవరెన్ని కుతంత్రాలు చేసినా అతని గెలుపు ఖాయమని అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఎవరు ఆపలేరని అన్నారు . అలాగే 2029 లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో తుమ్మా పరాశర్ గౌడ్ , ఆఫ్రిది , పవన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు .



# గవర్నర్‌ను కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- జిల్లా పర్యటనకు రావాల్సిందిగా కోరిన రఘురాం రెడ్డి, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి



**ఖమ్మం, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన తండ్రి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికం, పర్యాటకంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు.ఇటు ఖమ్మం ఖిల్లా, దక్షిణ ఆసియాలోనే పెద్దదైన బౌద్ధ స్థూపం, కూసుమంచి లో కాకతీయులు నిర్మించిన శైవాలయం,అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానంతో పాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సింగరేణి, పలు కేంద్రీయ పరిశ్రమలు, ప్రాజెక్టులు, అటవీ సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. తమరు రాష్ట్ర గవర్నర్ గా.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తే.. మరింత ప్రాచుర్యం లభిస్తుందని, వీలైనంత త్వరగా రావాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్పందిస్తూ.. తప్పకుండా వీలైనంత త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తానని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి మాటిచ్చారు.ఎంపీ స్పందిస్తూ గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# విన్నర్ ఎడ్జ్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**గంగాధర, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో గల విన్నర్ ఎడ్జ్ కాన్వెంట్ హై స్కూల్ లో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని గోపికల వేషాదారలలో చూపరలను ఆకట్టుకున్నారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో ఉట్టిని కొట్టి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లయ్య మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు సాంస్కృతి సాంప్రదాయాలు తెలిపే విధంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీసు స్టేషన్ నుంచి కమాన్ కు వెళ్ళే దారిలో ట్రాఫిక్ జామ్ అవుతున్న పట్టించుకోని అధికారులు



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని రూరల్ పోలీసు స్టేషన్ నుంచి కమాన్ కు వెళ్ళే దారిలో ట్రాఫిక్ జామ్ అవుతున్నది, ఇక్కడ టిఫిన్ సెంటర్లకు, టీ స్టాల్లకు, పాన్ టెలకు వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వలన రోడ్డు పై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు, అందువల్ల అటు నుంచి వెళ్ళే వాహనాలకు వెళ్ళడానికి కష్టం అవుతున్నది. ఇక్కడ ముఖ్యంగా కమాన్ వైపు వెళ్లే వాహనాలు, మరియు పాసుపోర్టు కార్యలయంకు వచ్చే వాహనాలు, స్కూలు, కాలేజీలకు, కార్యాలయాలకు, మార్కెట్ కు వెళ్ళడానికి ఈ దారి ముఖ్యమైనది కాబట్టి ఎల్లపుడూ రద్దీగా ఉంటుంది, రోడ్డు మీద వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతున్నదనీ, అధికారులు స్పందించి రోడ్డు మీద వాహనాలను పార్కింగ్ చేయనివ్వకుండా చేయగలరని స్థానికులు కోరుతున్నారు.

# ప్రతి సలహా, సూచన రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాం..

- నూతన ఆర్ఓఆర్ చట్టం 2024 ముసాయిదాపై చర్చ వేదికలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా... ● హాజరైన రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాపై చర్చ వేదికలో ప్రతి ఒక్కరూ ఇచ్చిన సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు.నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాపై చర్చవేదికను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించగా,కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ చర్చకు జిల్లాలోని రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అందరి సలహాలు, సూచనల పై ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల ఆర్డీవో నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాలోని ప్రతి అంశాన్ని అందరికీ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు నిపుణులతో కమిటీ వేసిందని, దాదాపు 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, ఆరు నెలల్లోనే ఈ ముసాయిదాను తయారు చేసిందని తెలిపారు. భూ సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో చట్టం చేయనుందని పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే ఆన్లైన్లో సలహాలు, సూచనలు స్వీకరించిదని గుర్తు చేశారు. చట్టం అందరికీ ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఇప్పుడు నేరుగా స్వీకరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లాలో రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామానికి వీఆర్ఓ, వీఆర్ఏలను నియమించాలని, ప్రతి ఏడాది భూమికి సంబంధించి కనీస రుసుం వసూలు చేయాలని, ప్రతి సంవత్సరం పహాని తయారు చేయాలని, గ్రామంలోని ప్రభుత్వ భూముల వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉండేలా చూడాలని, అన్ని భూములను రీ సర్వే చేయాలని, ధరణిలోఎదురైనా సమస్యలను పరిష్కరించాలని, ప్రోహిబిటెడ్ భూముల విషయంలో నిర్ణయం తీసుకోవాలని చర్చ వేదికకు వచ్చిన వారు తెలియజేశారు. ఇక్కడ తహసీల్దార్లు,రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# గంగుల దిలీప్ కుమార్,వంగల విద్యాసాగర్, కలిసి నూతన కమీషనర్‌కు సన్మానించి,పలు అంశాలపై వినతి



**కరీంనగర్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ "చాహత్ బాజ్‌పాయ్ " IASని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియడం జరిగింది. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో గల వివిధ సమస్యలపై వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణ డంప్ యార్డ్ నిర్లక్ష్యం, త్రాగునీటి ఎద్దడి శివారు, ప్రాంతాలకు త్రాగునీటి సమస్య, అక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపు, హోల్డింగ్స్ యాడ్స్ బోర్డుల అనుమతులను పరిశీలించగలరు , స్మార్ట్ సిటీ పనులు మధ్యలోనే ఆగిపోయిన పనులను పునః ప్రారంభించాలని కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి TPCC చేనేత సెల్ కార్యదర్శి నాయకులు గంగుల దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 31 వ డివిజన్ ప్రెసిడెంట్ వంగల విద్యాసాగర్ నూతన కమిషనర్కి శుభాకాంక్షలు తెలుపుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత-శ్రీనివాస్ రెడ్డి





**గంగాధర, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధరమార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో గంగాధర వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత-శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గంగాధర వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు చైర్మన్, పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రజిత- శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గంగాధర వ్యవసాయ మార్కెట్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది ఉన్నారు.

# ఆర్.ఎం.పీ, పి.ఎం.పీ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు మంత్రినీ కలిసిన ముస్తాక్ అహమద్....



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారము 24 ఆగస్టు నాడు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఐటి మరియు అసెంబ్లీ వ్యవహారాల మంత్రి ని హైదరాబాద్ నగరంలో మినిస్టర్ క్వార్టర్స్ లోని వారి నివాసం యందు ఆర్.ఎం.పి, వైద్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తాక్ అహ్మద్(చామన పల్లి) మంత్రినీ కలిసి ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల సమస్యలను వివరించడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పీ, వైద్యుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.

# శ్రీ గాయత్రీ టెక్నోలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు




**బయ్యారం,ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకుని మండలంలోని గందంపల్లి లోని శ్రీ గాయత్రీ టెక్నో ది ఇంగ్లీష్ మోడల్ స్కూల్ నందు శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు.బాలికలు గోపిక వేషధారణలో కనువిందు చేశారు.బాలురు కృష్ణుని వేషధారణలో వేణుగానం వినిపిస్తూ కోలాటం,నృత్యంతో అలరించారు.పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు మరిచి పోరాదని,ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత,ఉత్సాహం పెంచుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా భవిష్యత్తు మార్చుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రమౌళి, జీవిత, హర్షిత, భువనేశ్వరి,శిరీష,మంజుల,చమిలి,రేణుక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## డైయిరీ పార్లర్‌ను సందర్శించిన డీఆర్‌డీఓ అధికారులు

- మహిళలు ఆర్ధిక స్వలంబన సాధించాలి
- స్వయం ఉపాధి కోసం మహిళలు ముందుకు రావాలని పిలుపు




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్.ఆర్.కే మిల్క్ డైయిరీ పార్లర్ ను డీ.ఆర్.డీ.ఓ అధికారులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడానికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డైయిరీ పార్లర్ ను ప్రారంభించామన్నారు. సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల మహిళలు సొంతవ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.. దీనికోసం సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, డీపీఎం పద్మయ్య, ఏపిఎం మల్లేశం, సిసి మంగ్యనాయక్, వీవోఏ మానస, డైరీ పార్లర్ నిర్వాహకురాలు కులేరి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలి: వెన్నం కృష్ణ రెడ్డి



**గార్ల, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు కమ్యూనిస్టు ల పోరాట వారసత్వాన్ని ముందు కు తీసుకు వెళ్ళాలని డోర్నకల్ మండల సిపిఎం సినియర్ నాయకులు వెన్నం కృష్ణ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.స్దానిక మంగపతిరావు భవనంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మానుకోట తాలుకలో గార్ల మండలం అనేక ఉద్యమాలకు కేంద్రంగా ఉండేదని, మండలాలతో పెనవేసుకున్న 8 ఏండ్ల పోరాట అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలను సమికరించి పోరాటాలు చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వలస వచ్చి డోర్నకల్ మండల పార్టీ నిర్మాణంలో ఒకరిగా ఉంటూ, వృద్ధాప్యాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ కార్యక్రమాలలో ఉంటున్న కృష్ణారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, డోర్నకల్, గార్ల మండల నాయకులు దాసరి మల్లేశం, వి.పి వెంకటేశ్వర్లు,డివైఎఫ్ ఐ నాయకులు వి.వీరభద్రం, వ్య.కా.స నాయకులు గంధసిరి వీరన్న, శ్రీను, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సిఎంసి స్థలంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను వెంటనే నిలిపివేయాలి: అఖిలపక్ష పార్టీల డిమాండ్

**బయ్యారం, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):**సి ఎం సి స్థలాన్ని కబ్జా చేసి ఎటువంటి అనుమతులు అక్రమంగా కట్టడాలు నిర్మించడానికి తక్షణమే నిలిపివేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రభుత్వ అధికారులను కోరాయి. మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడుతూ.....మండల కేంద్రంలో ఉన్న గ్రామానికి చెందిన స్థలంలో కొంత మంది స్వార్థపరులు అక్రమంగా గ్రామ పంచాయతీ నుంచి,మండల రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్వహించడం సరైంది కాదని, తక్షణమే ఆ నిర్మాణాలను నిలుపుదల చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఒక వైపు జాతీయ రహదారి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్న క్రమంలో అక్రమ కట్టడాలు నిర్వహించకుండా అధికారులు చూడాలని వారు కోరారు.చట్టపరంగా కోర్టు పరిధిలో ఈ సమస్య ఉందని, అయినా నిర్మాణాలు చేపట్టడం ఆక్షేపణీయమని వారు తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బయ్యారం అభివృద్ధికి స్థానికంగా ఉన్న ప్రజలు, రాజకీయ పార్టీల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాయని, ఆ కోవాలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రాథమిక వైద్య కేంద్రం ఏర్పాటు, మండల రెవెన్యూ, మండల అభివృద్ధి కార్యాలయాల నిర్మాణం, పోలీస్ స్టేషన్ ఏర్పాటు లాంటి ఎన్నో నిర్మించి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించిన చరిత్ర బయ్యారం గ్రామ అభివృద్ధి కమిటీకి ఉందని,అటువంటి స్థితిలో నేడు గ్రామానికి చెందిన స్థలాన్ని కొంతమంది స్వార్థపరులు, అవకాశవాదులు, కొంతమంది ద్రోహులు చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని సి ఎం సి స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారని వారు విమర్శించారు.సి ఎం సి స్థలంలో అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరుతూ మండల తహసీల్దార్ ను కలిసి వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామాన్ని నష్టపరిచే ఎటువంటి కార్యక్రమాలు చేపట్టిన అఖిలపక్ష పార్టీలుగా అడ్డుకొని తీరుతామని, ఎట్టి పరిస్థితులలో గ్రామానికి నష్టం జరగకుండా చూస్తామని, సిఎంసి స్థలం సాధించే వరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని,ఈ క్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఎం జిల్లా నాయకులు మండా రాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ముల్కూరి జగ్గన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు రామచంద్రుల మురళి, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏనుగుల ఐలయ్య, సిపిఐ మండల నాయకులు బందెల కళింగ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నామ బాబురావు, నాయకులు రామగిరి భిక్షం, బిల్లకంటి సూర్యం,నాయిని శ్రీనివాస్ రెడ్డిలు ఉన్నారు.



## వరంగల్ పశ్చిమ నియోజకవర్గమే కుటుంబంగా భావించి నిత్యం ప్రజలమధ్యనే ఉంటున్నా...

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్యాంప్ కార్యాలయం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయి..
- అన్యాయాన్ని సమర్థించేది లేదు,తప్పుచేస్తే నావరైన ఉపేక్షించేదిలేదు..
- పార్టీ, ప్రభుత్వం జోడేడ్ల మాదిరి నడిపించాలి..
- 28నుంచి వార్డుల్లో క్షేత్ర స్థాయిలో, అధికారులతో పర్యటన..
- దేశంలోనే 11ఏళ్ళు సుదీర్ఘ డీసీసీ అధ్యక్ష పదవిలో కొనసాగిన ఏకైక వ్యక్తిని..
- కొత్త ఓటర్ల నమోదు,ఓట్ల మార్పులో అందరికీ అవగాహన కల్పించాలి..
- నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేళ్ల సుదీర్ఘ పోరాటాల నడుమ కార్యాలర్తల శ్రమ, ప్రజల నమ్మకంతో ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారికే పదవులు ఉంటాయని హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన 8నెలల తరువాత మొదటి సారి సమావేశం నిర్వహించు కుంటున్నామని, అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధికారం కోసం, నా గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో సముచిత స్థానాలు ప్రభుత్వ పరమైనవి,పార్టీ పరమైనవి కల్పిస్తానని అన్నారు. ప్రజలు మనకు అనితర భాద్యతలు ఇచ్చిన తరుణంలో కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్,డివిజన్ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. అందరికీ ఒకేసారి పదవులు రాకపోయినా ఎవరు అధైర్య పడవద్దని,పనిచేసే ప్రతి ఒక్కరిని గుర్తించి భాద్యతలు కల్పస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో దేశంలోనే ఎక్కువ రోజులు పార్టీ అధ్యక్షుడిగా కొనసాగానని, ఇప్పుడు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అధిష్టాననికి తెలియజేశనని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదలను డివిజన్ వారీగా నివేదికలు తయారు చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ కావ్య గెలుపులో భారీ మెజారిటీ ఇవ్వడం పట్ల ఏఐసీసీ హర్షం వ్యక్తం చేసింది.పరిపాలన పరమైన ప్రణాళికలు, పార్టీ అభివృద్ధి రెండు కూడా సమావుజ్జిగ సాగాలని కోరారు. పార్టీలో స్థాయిని బట్టి పదవులు, ప్రతి రెండు లేదా మూడు ఏళ్లకు ఒకసారి ఉంటాయన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ డివిజన్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకత్వం లోనే పార్టీ యొక్క అభివృద్ధి కీలకంగా ఉంటుందని,వారి యొక్క పనితనం మెరుగ్గా లేకుంటే పార్టీ మనుగడకే ప్రమాదం వాటిళ్ళుతుందన్నారు.ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నానని, ప్రజా సమస్యల నిర్మూలన కోసం నేనెప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. డివిజన్ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఒక కమిటీ నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ .వి.శ్రీనివాస్ రావు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్ లు పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, సయ్యద్ విజయశ్రీ రజాలి, ఏనుగంటి రాములు, మాజీ కార్పొరేటర్లు, బుద్ధ జగన్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, బోడ డిన్న, నాగరాజు, అశోక్, రావుల సదానందం, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, పెరుమాండ్ల రామకృష్ణ, అజీజ్ ఉల్లా బేగం,పల్లకొండ సతీష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, అంకుస్,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మేరీ, సరళ, కొంటె సుకన్య, స్రవంతి, రహీమున్నిసా మరియు డివిజన్, వార్డు అధ్యక్షులు, యువజన సంఘలా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అరిపిరాల ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్న కృష్ణాష్టమి వేడుకలు



**తోరూర్ ప్రతినిధి, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణం వందే జగద్గురుం సృష్టికర్త అయిన మహావిష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి శ్రీకృష్ణుడిగా ఎనిమిదవ అవతారాన్ని జన్మించిన కృష్ణ జన్మాష్టమిని గోకులాష్టమి, అష్టమి రోహిణి అని పిలుస్తారు. శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకుఎనిమిదవ గర్భంగా శ్రావణమాసం కృష్ణపక్షం ,అష్టమి రోజున కంసుడు చెరసాలలో శ్రీకృష్ణుడుజన్మించాడు. కృష్ణుని పుట్టినరోజు సందర్భంగా కృష్ణాష్టమి జరుపుకుంటారు. ఆరోజు అందరూ ఉదయాన్నే లేచి ప్రాణాలు చేస్తారు భక్తులు ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. ఆరోజు కృష్ణుడికి ఇష్టమైన శ్రావణమాసంలో లభించే పండ్లు ,అటుకులు, బెల్లం కలిపిన వెన్న, మీగడ, నైవేద్యంగా పెడతారు. అందరూ ఉయ్యాల కట్టి అందులో కృష్ణుని విగ్రహం పడుకోబెట్టి ఊపుతారు. పాటలు పాడుతారు. పల్లెటూరులో ఎత్తుగా ఉట్లు కట్టి కొడతారు. కృష్ణాష్టమి రోజున ప్రత్యేక



పూజలు చేసి గ్రామాలలో, పట్టణాలలో వేడుకలు జరుపుకుంటారు. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని అరిపిరాల గ్రామంలో గల ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థినీ ,విద్యార్థులచే శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అందరినీ అలరించే విధంగా వారి తల్లిదండ్రులు ఏర్పాటు చేయగా శనివారం రోజున పాఠశాల ప్రాంగణంలో శ్రీకృష్ణ, జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో చిన్నారులతోపాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొని అందరిని ఆనందింప చేశారు. ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు దర్గయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా శ్రీకృష్ణుని వేషధారణలో వై శశాంక్ , టి సాయి గణేష్గోపికల వేషధారణలో డి సహస్ర పి తేజశ్రీ డి మాధవి తదితర విద్యార్థినులు పాల్గొన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు దర్గయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో ఆనందదాయకంగా ఉంటుందని అన్నారు. ఎంతో ఓపికగా తమ పిల్లలను వేషధారణలో తయారుచేసి పాఠశాలకు పంపించిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల తోపాటు మేము సైతం అంటూ విద్యార్థుల కేరింతల నడుమ ఉపాధ్యాయులు ఉట్లు కొట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. పాఠశాల అధ్యాపకులు జి శ్రీనివాస్ ,ఆర్ లత ,బి శ్రీనివాస్, కే సరిత ,జి శ్రీనివాసులు ,వి అనురాధ ,టి అశోక్, పి రమేష్ వీటితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## నర్సింహులపేట ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన కెవిపిఎస్, ప్రజాసంఘాల నాయకులు

**నర్సింహులపేట, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల నర్సింహులపేట ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్న మాలోత్ సురేష్ ను సిపిఎం పార్టీ కెవిపిఎస్,ప్రజాసంఘాల నాయకులు గునుగంటి మోహన్, మందుల యాకుబ్, సురేష్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా శాలువాతొ సత్కరించి ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గునుగంటి మోహన్ మాట్లాడుతూ కుల, మత,వర్గ,లింగ బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక కాలంలో యువత చెడు మార్గాలలో ప్రయాణిస్తూ మద్యం కు బానిసై ఉన్నత చదువులకు దూరం అవుతూ తల్లిదండ్రులకు తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి భవిష్యత్ కు బంగారు బాటలు వెయ్యాలన్నారు. అదేవిధంగా త్రాగి వాహనం నడిపే వారిపై ఉక్కు పాదం మోపాలని నర్సింహులపేట మండలాన్ని ఒక ఆదర్శవంతమైన మండలంగా మరియు నేర రహిత మండలం గా తీర్చిదిద్దాలని కోరారు.

## వంద రోజుల్లోనే అనేక హామీలు అమలు చేసాం

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్

**నర్సింహులపేట, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో మండల కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. తాము ఇతర ఖర్చులన్నీ తగ్గించుకుని ప్రజలకు రుణమాఫీ చేశామని, ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా తాము రుణమాఫీ చేశామని, ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయని, మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తామని రమేష్ తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వంలా తాము మోసం చేయట్లేదని, కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ పేర ప్రజలను రెండుసార్లు మోసం చేసిందని, రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారని రమేష్ విమర్శించారు. చేసిన మంచి పనిని కూడా తాము ప్రచారం చేసుకోలేదని, గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ దస్రు నాయక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ పి ఎస్ ఎస్ డైరెక్టర్ రజనీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎర్ర నాగి రమేష్ గుండాల బిక్షం గుండ గాని వెంకన్న గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఉప్పలయ్య రమేష్ ఐలయ్య అనిల్ నాయక్ శ్రీనివాస్ ఎంకన్న రవి యాదగిరి కాసయ్య కన్నా రమేష్, మల్లయ్య మధు మధుకర్ రెడ్డి ధనుంజయ అనిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్, చంద్రారెడ్డి అశోక్ రెడ్డి రవీందర్ రెడ్డి రాజు కుమార్ ఏరానాగి వెంకన్న రాజేందర్ నాయక్ లచ్చు ముఖేష్ నాగరాజు నరేష్ గౌడ్ వివిధ గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బయోస్టాడ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

- ఇంద్రసేన సీడ్స్, పెస్టిసైడ్స్ ముమ్మిడివరం (మామిండ్ల సంపత్) ఆధ్వర్యంలో..





**సంగెం, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలం మొంద్రాయి గ్రామంలోని రైతు వేదికలో ముమ్మిడివరం గ్రామానికి చెందిన ఇంద్రసేన సీడ్స్, పెస్టిసైడ్స్ మామిండ్ల సంపత్ ఆద్వర్యంలో బయోస్టాడ్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్ వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు వివిధ పంటలపై వచ్చు. తెగుళ్ళు వాటి యజమాన్య పద్దతులపై రైతులకు 'అవగాహన కల్పించారు. అనంతరం కంపిని ఉత్పత్తులు వాడిన రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రంజిత్ కుమార్ మాట్లాడుతూ... భారతదేశంలో, ప్రపంచ వ్యాప్తంగా, బయోటెక్నాలజీ వస్తువులతో కూడిన వ్యవసాయ ఇన్పుట్ల మార్కెట్ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. రసాయన రంగానికి భిన్నంగా, మామూలుగా రెండంకెల వృద్ధిని కలిగి ఉంది, ఇది ఏటా దాదాపు 3-5% చొప్పున పెరుగుతోంది. పర్యావరణానికి హాని కలిగించని, మట్టికి హాని కలిగించని వస్తువులు కేవలం రైతు వర్గాల నుంచే కాకుండా సామాన్య ప్రజల నుంచి కూడా విశేష ఆదరణ పొందుతున్నాయి. భారతదేశంలో బయోస్టాడ్ట్ ద్వారా ఈ ప్రాంతంలో మొదట్లో నిరాడంబరమైన ప్రయత్నం భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ-ఇన్పుట్ల మార్కెట్గా అభివృద్ధి చెందింది. ఈ మార్కెట్లో, బయోస్టాడ్ట్ ఇండియా లిమిటెడ్ అగ్రగామిగా ఉందని ఆయన అన్నారు.పత్తి పంటకు ఏ సమయాలలో ఎలాంటి తెగుళ్లు ఆశిస్తాయి.ఆ తెగుళ్ల వల్ల పంటకు ఎంత మేరకు నష్టం కలిగే అవకాశం ఉంటుంది.ఆ తెగులను సకాలంలో ఎలా అరికట్టాలి అనే విషయాలపై అవగాహన ఉంటే ఏవైనా తెగుళ్లు ఆశిస్తే తొలి దశలోనే వాటిని అరికట్టి పంటను సంరక్షించు కోవచ్చు. వరి పంటను జిల్లాలో అధికశాతం రైతులు సాగు చేస్తున్నారు. గింజ పోసుకునే దశలో వరి పంటకు పురుగులు, తెగుళ్లు ఎక్కువగా ఆశించే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో సరైన సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.ప్రస్తుతం సుడిదోమ, మోగి పురుగు, పాముపొడ, నల్ల కంకి లాంటి తెగుళ్లు సోకే అవకాశం ఉంది. వాటి నివారణకు వ్యవసాయశాఖ అధికారుల సూచన మేరకు మందులు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కంపెని ప్రతి నిధులు రంజిత్ కుమార్, లక్ష్మణ్, అనిల్, డీలర్ మామిండ్ల సంపత్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై యాదగిరిగుట్ట, భువనగిరి పీఎస్‌లో బీఆర్ఎస్ ఫిర్యాదు

**యాదగిరిగుట్ట,ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**సీఎం రేవంత్ రెడ్డిపై యాదగిరిగుట్ట, భువనగిరి పోలీస్ స్టేషన్లలో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్టు వేశారని బీఆర్ఎస్ నేతలు గుర్తుచేశారు. లక్ష్మీనరసింహస్వామి మీద వాగ్దానం చేసి మాట తప్పి.. భక్తుల మనోభావాలు, మత విశ్వాసాలను దెబ్బతీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం దేవుడి పేరుతో అబద్ధాలు చెప్పారని.. తద్వారా లక్షలాది మంది భక్తుల విశ్వాసం ప్రభావితమైందని బీఆర్ఎస్ నేతలు అన్నారు. అందుకే మతపరమైన మనోభావాలు దెబ్బతీసినందుకు రైవంతత్ రెడ్డిపై BNS -2023 సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఫిర్యాదు చేశారు. అలాగే భువనగిరి పీఎస్‌లో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ఫిర్యాదు చేశారు.



# జర్నలిస్టులపై దాడి చేసిన నాయకులను అరెస్ట్ చేయాలి

- టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్కటీ రాజయ్య డిమాండ్



**టేకుమట్ల, 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన ఘటనపై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి భూపాలపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తు దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు ఎల్కటి రాజయ్య మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అక్కడక్కడ జర్నలిస్టు సోదరుల పై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సరైనది కాదని వారిని హెచ్చరించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో మహిళ జర్నలిస్ట్ రైతు రుణమాఫీ పై నిజానిజాలు వెలికి తీయాలని ఉద్దేశంతో కొండారెడ్డి గ్రామంలో మహిళా జర్నలిస్టు రైతులను సంప్రదిస్తున్న క్రమంలో అక్కడ ఉండే స్థానిక కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండ చూసుకొని మహిళా జర్నలిస్టు మీద దాడి చేసి, బూతులు తిడుతూ వారి ఫోన్లు కెమెరాలను లాక్కొని బీభత్సం సృష్టించారు. ఈ రకంగా మహిళా జర్నలిస్టుపై దాడి చేయడం హేమమైన చర్యగా భావిస్తున్నట్లు టీఎస్ ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. వెంటనే మహిళ జర్నలిస్ట్ పై దాడి చేసిన నాయకులను అరెస్టు చేసి, జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఇకపై రాష్ట్రంలో ఏ చోటనైన జర్నలిస్టుల మీద దాడులు జరిగితే సహించబోమని వారికి అండగా నిలబడి వారి తరఫున పోరాటానికి సిద్ధంగా ఉంటామని ఎలకటి రాజయ్య మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పెండల దేవరాజ్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల మహేష్ మాదిగ, జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శీలపాక హరీష్ మాదిగ, ఘన్పూర్ మండల అధ్యక్షులు ఈర్ల చిన్ని ,భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి పసుల కుమార్, నాయకులు నరేష్, రాకేష్, ప్రవీణ్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలతో, అమ్మాయిలు గొల్లభామల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉట్టి కొట్టారు. కృష్ణుని పాటలకు ఘనంగా నృత్యాలు చేశారు. గొల్ల భామలు ఆటపాటలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని యొక్క గొప్పతనాన్ని, ఆయన లీలలను పిల్లలకు చక్కగా వివరించారు. ఉత్తమ పాత్రధారి కి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ నివేదిత, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జిలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని వారి దరఖాస్తులు మండల వ్యవసాయ అధికారి తీసుకోవాల్సిందే

### - జిల్లాలో అగ్రికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ గురించి మహబూబాబాద్ జిల్లా అగ్రికల్చర్ ఎ ఓ అధికారులతో మహబూబాబాద్ ఎం ఎల్ ఎ మురళి నాయక్ తన క్యాంపు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఏదైతే రైతులకు రెండు లక్షల రుణమాఫీ మూడు విడుతలలో తీసుకున్న ఆయ లిస్టులో రాని వారి పేరును మళ్లీ సవరించి తక్షణమే వాటి పైన చర్యలు చేపట్టి వారికి రైతు రుణమాఫీ జరిగే విధంగా చొరవ చూపాలన్నారు. అలాగే రేషన్ కార్డు లేకున్నా భూమి ఉండి బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతుకు కచ్చితంగా రుణమాఫీ కావాల్సిందేనని అధికారులకు సూచించారు.బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను రెచ్చగొడుతు వారితో ధర్నాలు చేపిస్తూ ఉన్నారని,తక్షణమే రైతులతోటి సమీక్షలు నిర్వహించి వారి దరఖాస్తులను స్వీకరించి త్వరి త గతిలో వారికి రుణమాఫీ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.రైతు రుణమాఫీ విషయంలో రైతులు ఎవ్వరు అధైర్య పడనవసరం లేదని, కచ్చితంగా బ్యాంకులో రైతు రుణం తీసుకున్న వారికి రుణమాఫీ చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతును నష్టపోకుండా కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. రైతులు బి.ఆర్. ఎస్ నాయకుల మాటలు విని రోడ్ల పైన ధర్నాలకు దిగొద్దని వారి మాయలో పడి రైతులు నష్టపోవద్దన్నారు. రుణమాఫీ రాని వారు ఎవరైనా కలెక్టర్ కార్యాలయంలో గాని బ్యాంకు అధికారులతో గానీ లేదా ఎం ఆర్ ఓ ఆఫీస్ లో లేదా నా దరికి మీ యొక్క సమస్యను తక్షణమే తీసుకురావాల్సిందిగా కోరారు. యుద్ధ ప్రతిపాదికన మీయొక్క రైతు రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారులు మరియు వివిధ మండలాల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సర్జరీ కోసం 1,50,000/ఎల్ఓసి ఇచ్చిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, ఆగస్టు 24(పిసీడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ .హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లోతన నియోజకవర్గం నుంచి అత్యవసర ట్రీట్మెంట్ తన ద్వారా పొందుతున్నచంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామం, మాజీ ఎంపీటీసీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బొర్రా సురేష్, పాపకు అత్యవసర సర్జరీ కోసం 1,50,000/- ఒకలక్షా యాభై వేల రూపాయలు అవసరం అవ్వగా వెంటనే దగ్గరుండి ఎల్ఓసి,మంజూరు చేపించి హాస్పిటల్ కు వెళ్లి అందించిన తరువాత అదే హాస్పటల్లోములకలపల్లి మండలం,చవిటిగూడెం గ్రామం పొట్టా లావణ్య,దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామం బొంతు కమలమ్మ.అశ్వారావుపేట మండలం, కేశప్పగూడెం అలివేలు నాగార్జున, వీరు అందరూ అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ తీసుకుంటుండగా వారందరి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించమని డాక్టర్లకు సూచించి వారందరినీ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు.

## ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని తహాశీల్దార్‌కు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా వినతి



**తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** శనివారం రోజునతొర్రూరు లో స్థానిక తహశీల్దార్ కు చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా చేస్తున్నారు అని, తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన గూడేలలో మరియు తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ గూడేలలో మరియు తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన గిరిజన యువతకు ఎస్టీ కార్పోరేషన్ మరియు ఐటీడీఏ ల ద్వారా పది లక్షల రూపాయల రుణాన్ని స్వయం ఉపాధి కై మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, శివ ,నడిగడ్డ సందీప్,నూకల నవీన్,శీలం శ్రీనాథ్,భాస్కర్ నాయక్, భూక్యా నాగేష్, ధరావత్ తేజస్,మాదగాని వరుణ్, సతీష్,సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలి: మంత్రి పొంగులేటి



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయ సమావేశ మందిరంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధికారులు, పలు శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు పలు మార్లు సమావేశాలు నిర్వహించడం జరిగి సూచనలు అందించామని తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదించాలని సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని అన్నారు. ఇప్పటికే కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, అశ్విని కమీషనర్ కుడా వైస్ చైర్మన్, గౌతమ్ సిడీఎంఏ, హరిచందన రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి, అజిత్ రెడ్డి కుడా సీపీఓ, కాన్సల్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా సిరి పెరల్స్ జ్యువెలరీ వారి ఆధ్వర్యంలో బ్యాగ్స్ ప్లేట్లు బ్యాగ్స్ పంపిణీ

**చిట్యాల, ఆగస్టు 24(పిసిడబ్ల్యు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు బ్యాగు.ప్యాడు. డిక్షనరీ. పిఎస్ స్కూల్లో ప్లేటు. వాటర్ బాటిల్. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అలాగే తిరుమలాపూర్ పిఎస్ స్కూల్లో బ్యాగు పంపిణీ చేసారు 1998 స్థాపించినటువంటి సిరి జ్యువెలర్స్ ఈరోజు వరకు నాణ్యమైన బంగారాన్ని.బంగారు వస్తువులను కస్టమర్లకు అందిస్తూ. గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సెకండ్ ఎస్ఐ MD.శాఖాహాన్.మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్.హెచ్ఎం రఘుపతి. హెచ్ఎం దేవేందర్ రెడ్డి. డాక్టర్ అఖిల. టీచర్ బుర్ర సదయ్య. నీలిమ రెడ్డి. శ్రీనివాసు. సదయ్య. అమ్మ పాఠశాల చైర్మన్ చిదిరాల సరోజన.తోట శ్రీకాంత్.ఆకుల రాజు.తోట నిరంజన్ తదితరులు పాల్గొన్నారు



## వక్ఫ్‌బోర్డ్ చట్టంలో మార్పులు చేయాలనుకోవడం అభ్యంతరకరం : బీవీ రాఘవులు



**హైదరాబాద్, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు చట్టాన్ని సవరించి మార్పులు చేయాలనుకోవడం అభ్యంతరకరమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిస్తున్నాననే స్పృహ లేకుండా ప్రధాని మోదీ దూకుడుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మతతత్వ ఆలోచనలను విడిచిపెట్టకుండా కొనసాగిస్తున్నారని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో జాతినుద్దేశించి ప్రసంగించడమే అందుకు నిదర్శనమన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం, శనివారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక మతంలో ఇంకో మతస్తులుండొద్దంటూ బీజేపీ నేతలు చెప్తారని గుర్తు చేశారు. వక్ఫ్‌బోర్డులో మాత్రం ఇతర మతస్తులను చేర్చి నియంత్రించాలని చెప్తున్నారని అన్నారు. ఈ ద్వంద్వ ప్రమాణాలేంటని ప్రశ్నించారు. దయాదాక్షిణ్యాలతో ఇచ్చిన భూములను నియంత్రించడమే వక్ఫ్‌బోర్డు పని అని చెప్పారు. వాటి మీద ప్రభుత్వం నియంత్రించడానికి పూనుకోవడం న్యాయం కాదన్నారు. అవినీతిపై ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం స్పందిస్తే బాగుంటుందని అన్నారు. హర్యానా, జమ్మూకాశ్మీర్, మహారాష్ట్ర, జార?ండ్‌లో ఎన్నికలు జరుగుతున్నాయనీ, దుర్బుద్ధితో మత విభజనను సృష్టించి ఓట్లు పొందాలని బీజేపీ చూస్తున్నదని విమర్శించారు. యూనిఫామ్ సివిల్ కోడ్, కామన్ సివిల్ కోడ్‌లో లోపాలుంటే సవరించుకోవచ్చునీ, దాన్ని కమ్యూనల్ సివిల్ కోడ్‌గా మారుపేరు పెట్టారని ప్రధాని మోదీ మత దురభిప్రాయాన్ని రెచ్చగొడుతున్నారని రాఘవులు చెప్పారు. కింది స్థాయి వ్యక్తులు వ్యాఖ్యలు అర్థం చేసుకోవచ్చునీ, ఇది ప్రధాని హెూదాకు తగదని అన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉంచాల్సిన వ్యక్తి చీలిక తెస్తున్నారని విమర్శించారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను మారుస్తామంటున్నారని, ఉత్తరాఖండ్‌లో మార్చారనీ, అనేక పరిణామాలు జరిగాయని వివరించారు. అన్ని మతాల్లో పురుషాధిక్యత కొనసాగుతున్నదనీ, దాన్ని తగ్గించాలని కోరారు. వివిధ మతాల్లో మహిళలకు సమాన అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే మహిళలు, మైనార్టీలకు మేలు జరగబోదని అన్నారు. స్వార్థపూరిత, ఓట్ల రాజకీయాల కోసం వాడుకోవడాన్ని తీవ్రంగా వ్యవరేకిస్తున్నామని చెప్పారు.

## చర్లపల్లి స్టేషన్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం : రైల్వే కేంద్ర సహాయ మంత్రి రన్విత్ సింగ్



**హైదరాబాద్, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** చర్లపల్లి రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభిస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.700కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనులు 2026 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యమని చెప్పారు. ఇప్పటి వరకు 27శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. చర్లపల్లి స్టేషన్ పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ పరిధిలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. నీటి సదుపాయం కల్పించేందుకు పెద్ద ఎత్తున ట్యాంకులను సైతం సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్త ప్లాట్ ఫామ్స్, లిఫ్ట్‌లు, వైయిటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలను సైతం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్?లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5వేలకోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారన్న ఆయన.. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ని సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరో వైపు రైళ్లలో జనరల్ బోగీలను సైతం పెంచనున్నట్లు తెలిపారు. దశల వారీగా జనరల్ బోగీలు పెంచి.. ప్రయాణిలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# మహిళా హక్కులకు దిక్కేది ...?

**- నేడు మహిళా సమాన హక్కు దినోత్సవం**

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** దేవుడు ప్రతి ఇంటిలో ఉండలేక ఓ అమ్మను సృష్టించాడని మహిళ గొప్పతనాన్ని గురించి చెబుతుంటారు. మహిళ గురించి ఎంతోమంది పొగిడిన కీర్తించిన ఆకాశంలో సగంగా ఉన్న మహిళలకు ఇంటా బయట అవమానాలు తప్పడం లేదు. ప్రభుత్వపరంగా ఎన్నో హక్కులు పొందిన అవినీతికి కొన్ని కాగితాలకే పరిమితమై ఉన్నాయి. సమాజంలో మహిళలు దోపిడీకి గురి అవుతూనే ఉన్నారు .దీంతో వనితలు వ్యక్తిత్వాన్ని కాపాడుకునేందుకు ఉద్యమ బాట పడుతున్నారు. జనాభాలో సగం భాగం ఉన్న వీరికి అనుకున్న చట్టాలు మాత్రం రూపం దాల్చడం లేదు .అవి రూపొందించిన వాటి అమలు అంతంత మాత్రంగానే ఉంది. మహిళా సాధికారిక సాధించుకుంటా మంటున్న నేతల మాటలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. చట్ట సభల్లో 50% రిజర్వేషన్లు అటకెక్కాయి స్థానిక సంస్థల్లో ఎన్నికల లో ఎన్నికైన మహిళల హక్కుల సైతం కాలరాస్తున్నారు. నేడు హైటెక్ యుగంలో అమ్మాయిలను చిన్నచూపు చూస్తున్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు మహిళలు సమాన హక్కుల కోసం పోరాడుతున్నారు. చట్టసభలలో మహిళలు ఎక్కువగా ఎన్నికైతే నే మహిళా బాధ్యత చట్టాలు రూపొంది అమలకు నోచుకుంటాయి .ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అన్న మహిళా సాధికారిక నినాదం ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు మాత్రం అనుభవించలేకపో తున్నారు. సర్పంచు ,ఎంపీటీసీ, ఎంపీపీ ,జడ్పిటిసి ,కౌన్సిలర్ ,మున్సిపల్ చైర్మన్‌గా పొందిన వారంతా మన ప్రాంతాలను ప్రగతి పథంలో నడిపిస్తామని ప్రతిజ్ఞ అయితే చేశారు. కానీ అడుగు ముందుకు వేయడం లేదు వారి స్థానంలో భర్తలు, కుమారులు ,ఇతర కుటుంబీకులు పెత్తనం చెలాయిస్తున్నారు. కేవలం సమావేశాలకి హాజరై సంతకాలు చేయడానికి 90 శాతం మహిళా ప్రజాప్రతినిధులు పరిమితం అవుతున్నారు .వారికి ప్రభుత్వం కల్పించిన హక్కులను వినియోగించుకునే స్వేచ్ఛ ఇచ్చినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది.

**ఆలోచన ధోరణిలో మార్పు రావాలి..**

ఒకప్పుడు పురుషులు మాత్రమే చేయగ లరు అనుకుని అనేక పనులను ఇప్పుడు మహిళలు కూడా చేసి చూపిస్తున్నారు. అంతేకాదు వారిని మించిపోతున్నారు కూడా ఒకవైపు ఉద్యోగంతో సతమతమవుతూ ఇంటి బాధ్యతలు నిర్వహిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ సామాజిక అభివృద్ధి కూడా ఎక్కువ సాధ్యమవుతుంది .ఒక సాధారణ మహిళ సామర్థ్యం ఒక సాధారణ పురుషుని మేధో సామర్థ్యం కంటే ఎక్కువ అని పరిశోధనలు రుజువు చేశాయి మహిళలకు సరైన అవకాశాలు ఇచ్చి నట్లయితే వారు అన్ని



రంగాల్లో పురుషులతో సమానంగా వారి సామర్థ్యాన్ని నిరూపించుకోగలరు. మహిళలు పురుషులతో పాటు సమాన స్థాయి చేరుకోకపోవడానికి ప్రధాన కారణం వారికి విద్యను ఇతర అవకాశాలను పురుషులతో సమానంగా అందించకపోవడమే.

# తొర్రూరు బస్టాండ్‌లో దొంగలు పడ్డారు ?

**- మహిళల పరుసులు మాయం - బస్టాండ్ ఆవరణలో తనకిలు నిర్వహించిన పోలీసుల బృందం - సీసీ కెమెరాలు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు**

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ బస్టాండ్‌లో ,రైల్వే స్టేషన్ లు, రద్దీగా ఉండే ప్రదేశాలలో జేబు దొంగలు సర్వసాధారణంగానే ఉంటారు. ఎన్ని మార్లు మైకులలో ప్రచారం చేసినప్పటికీ ప్రయాణికుల ఆత్రుతలను గమనించి దొంగతనాలు చేసేవారు వారి నైపుణ్యంతో మహిళల మెడలోని గొలుసులను పర్సు ,విలువైన వస్తువులను దొంగలిస్తూనే ఉన్నా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ఏర్పాటు చేసిన దగ్గర నుండి రద్దీగా ఉండే బస్సు ప్రాంతంలో అదను చూసి దొంగలు రెచ్చిపోతున్నారు. మహబూబాబాద్ జిల్లా



తొర్రూరు టీజేఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో సీసీ కెమెరాలు లేకపోవడం గా ఇదే అదరుగా భావించిన దొంగలు దొంగతనాలు చేస్తూనే ఉన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు లేకపోవడంతో పోలీసులకు కూడా దొంగలను పట్టుకోవడం కష్టతరంగా మారిందని అంటున్నారు. గతాన్ని పరిశీలిస్తే తొర్రూర్ బస్టాండ్ ఆవరణలో అనేక మంది సెల్ ఫోన్లు ,నాలుగు తులాల బంగారం, మహిళల పరుసులు ,విలువైన వస్తువులు పోతూనే ఉన్నాయి. శనివారం రోజున చేతిపరుశులు పోయాయని పోలీసులకు ఫిర్యాదు చేయగా



తొర్రూరు పట్టణానికి చెందిన ఏఎస్ఐ అశోక్ రెడ్డి పోలీసుల బృందంతో బస్టాండ్ ఆవరణలో తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ లోని కంట్రోలర్ 15 నిమిషాలకు ఒకసారి జేబుదొంగలు ఉన్నారు జాగ్రత్త అంటూ మైక్ లో ప్రచారం చేస్తున్నప్పటికీ కూడా దొంగతనాలు ఆగటం లేదంటే వారికి సీసీ కెమెరాల భయం లేకుండా పోయిందని అర్థం అవుతుంది అని స్థానిక ప్రయాణికులు పేర్కొంటున్నారు. బస్టాండ్ ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

# షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి..

- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీని అమలు చేయాలని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా సంగేమ్ మండలం కాపులకనపర్తి సొసైటీ ఎదుట నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ వైఖరితో రాష్ట్రంలోని రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉన్నదని వాపోయారు. వారికి ధైర్యం చెప్పాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎదుటివారిపై అనాలోచితంగా మాట్లాడుతూ.. నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారని దుయ్యబట్టారు. ఉద్యమంలో రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కేసీఆర్ ప్రభుత్వం అన్నీ అమలు చేసిచూపించిందని, దేశంలో గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిందని కొనియాడారు. ఇన్ని చేసిన కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారన్న ఆలోచనతోనే రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో 40వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి, క్యాబినెట్‌లో మాత్రం 31వేల కోట్లు కేటాయించారని, బడ్జెట్‌లో 17 వేల కోట్లు కేటాయించారని, తీరా



చూస్తే 7500 కోట్లు మాత్రమే మాఫీ చేశారని, ఇదెక్కడి లెక్క అని మండిపడ్డారు. రుణమాఫీ పూర్తిగా చేశామని రేవంత్‌రెడ్డి ప్రకటనలు చేస్తున్నారని, మరోవైపు ఆర్థిక మంత్రి ఇంకా చేయలేదు, చేస్తున్నామని మాట్లాడుతున్నారని, ఖమ్మంలో మరో మంత్రి 30 శాతం మందికే ఇచ్చామని, ఇంకా చేస్తామంటున్నారని, మాఫీ లెక్కలపై ప్రభుత్వానికే క్లారిటీ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సీజన్ ప్రారంభంలో రోహిణి కార్తెలో రైతులకు రైతుబంధు అందిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ మాత్రం పంట కోతల సమయంలో ఇచ్చిందని, ఈ యేడాది ఇంత వరకు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు ప్రజలు, రైతులందరూ కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి తప్పు చేశామని బాధపడుతున్నారని, తాము ఎక్కడికి వెళ్లినా ఇదే విషయాన్ని మాట్లాడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అధికార పక్షం ఎంత ముఖ్యమో ప్రతిపక్షం అంతకంటే ముఖ్యమని, కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నింటినీ అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డికి కేటీఆర్ పరామర్శ

**హైదరాబాద్, ఆగస్టు 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డిని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పరామర్శించారు. గత కొద్దిరోజులగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన



హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

బాలకృష్ణారెడ్డిని పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృ ష్ణారెడ్డి కుటుంబ సభ్యులతోను కేటీఆర్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పారని కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ సీనియర్ నేత అయిన జిట్టా బాలకృష్ణారెడ్డి బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడు తున్నారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరి ఆయన నెల రోజులుగా చికిత్స తీసుకుంటున్నారు. వైద్యులు ప్రస్తుతం ఐసీయూలో ఉంచి ఫ్లూయిడ్స్ అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు.